క్లుప్తంగా

విద్యుత్‌షార్ట్ సర్క్యూట్‌తో షాపు దగ్ధం



కాలిపోయిన కిరాణా షాపు

గుడిబండ: మండల పరిధిలోని ఫళారం గ్రామానికి చెందిన రాముకు చెందిన కిరాణా షాపు మంగళవారం అర్ధరాత్రి విద్యుత్‌షార్ట్ సర్క్యూట్‌తో పూర్తిగా కాలిపోయింది. స్థానికులు మంటలను ఆర్పేందుకు ప్రయత్నించినా ఫలితం లేకపోయింది. షాపులో ఉన్న ఫ్రిజ్‌తో పాటు సరుకులు మొత్తం కాలి బూడిదయ్యాయి. ఐదేళ్ల దాదాపు వెయ్యి వక్క చెట్లు ఎండిపోవడంతో తీవ్రంగా నష్టపోయి కిరణా షాపు పెట్టుకున్నామని, ఇప్పుడు అది కూడా కాలిపోవడంతో ఎలా బతకాలో అర్థం కావడం లేదంటూ రాము కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరయ్యారు. ప్రభుత్వమే తమను ఆదుకోవాలని కోరారు.

నేడు గడప గడపకూ మన ప్రభుత్వం

గుడిబండ: మండల పరిధిలోని మందలపల్లి-1 గ్రామ పంచాయతీలో దిన్నేహట్టి, ఎమ్.ఎస్.తండా గ్రామాల్లో గురువారం గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ రామారావు ఓ ప్రకటనలో తెలిపారు. ఎమ్మెల్యే తిప్పేస్వామి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు.

ముగిసిన అధ్యక్ష, ఉపాధ్యక్ష ఎన్నికలు



ఏకగ్రీవంగా ఎన్నికైన అధ్యక్ష ఉపాధ్యక్షులను అభినందిస్తున్న కాంగ్రెస్ నాయకులు

పావగడ: తాలూకా వ్యాప్తంగా మూడు రోజులుగా జరుగుతున్న 34 గ్రామ పంచాయతీల రెండో విడత అధ్యక్ష, ఉపాధ్యక్ష స్థానాల ఎన్నికలు బుధవారంతో ముగిశాయి. వెంకటాపురం గ్రామ పంచాయతీ అధ్యక్షురాలిగా రాధమ్మ, ఉపాధ్యక్షురాలిగా వరలక్ష్మమ్మ, కొడమడుగు అధ్యక్షురాలిగా అడవక్క, ఉపాధ్యక్షుడిగా ఉమేశ్, కోటగుడ్డ అధ్యక్షురాలిగా నాగమణి, ఉపాధ్యక్షురాలిగా కామాక్షి, వళ్లూరు అధ్యక్షురాలిగా పద్మావతి, ఉపాధ్యక్షురాలిగా మంజుల, పళవల్లి అధ్యక్షుడిగా దినేశ్, ఉపాధ్యక్షురాలిగా అనసూయమ్మ, కామనదుర్గ అధ్యక్షురాలిగా సరిత, ఉపాధ్యక్షురాలిగా ముత్యాలక్క ఎన్నికయ్యారు. అలాగే న్యాయదకుంటె అధ్యక్షురాలిగా మంజులమ్మ, ఉపాధ్యక్షుడిగా పరమేశ్, పొన్నసముద్రం అధ్యక్షుడిగా హనుమంతరాయ, ఉపాధ్యక్షురాలిగా అనితమ్మ, రంగసముద్ర అధ్యక్షురాలిగా మారక్క, ఉపాధ్యక్షురాలిగా భవాని, సొసలకుంటె అధ్యక్షురాలిగా విజయలక్ష్మి, ఉపాధ్యక్షుడిగా రామచంద్ర, అరసికెరె అధ్యక్షుడిగా నాగరాజు, ఉపాధ్యక్షురాలిగా హనుమక్క ఎన్నికయ్యారు.

సమస్య పరిష్కరించడం హర్షణీయం



వేణురెడ్డిని సన్మానిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

హిందూపురం: మున్సిపల్ మార్కెట్ కమర్షియల్ కాంప్లెక్స్ వ్యాపారుల ఇబ్బందులు పరిష్కరించినందుకువైఎస్సార్‌సీపీ సమన్వయకర్త దీపికా, నాయకులు వేణురెడ్డికి వ్యాపారులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ మేరకు వారిని బుధవారం వారిని సన్మానించారు. కొత్త మార్కెట్ ఆవరణ చుట్టూ ఉన్న అనధికారిక దుకాణాలను తొలగించడం సంతోషకరమన్నారు. కార్యక్రమంలో కార్యక్రమంలో చిలమత్తూరు ఎంపీపీ పురుషోత్తం రెడ్డి, కాంప్లెక్స్ కమిటీ ప్రెసిడెంట్ రాము, కార్యదర్శి నాగిరెడ్డి, ఉపాధ్యక్షులు రెహమాన్ తదితరులు పాల్గొన్నారు.

నవరత్నాలతో అందరికీ మేలు



రొద్దం: కందకూర్లపల్లిలో సంక్షేమ లబ్ధిని వివరిస్తున్న ఎమ్మెల్యే శంకరనారాయణ



అమరాపురం: వీరాపురంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే తిప్పేస్వామి

- 'గడప గడపకూ మన ప్రభుత్వం'లో ఎమ్మెల్యేలు శంకరనారాయణ, తిప్పేస్వామి

రొద్దం: ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందుతున్నాయా? లేదా తెలుసుకునేందుకే గడప గపడకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మాజీ మంత్రి, ఎమ్మెల్యే మాలగుండ్ల శంకరనారాయణ తెలిపారు. బుధవారం మండలంలోని రొద్దం గ్రామ పంచాయతీ కందుకూర్లపల్లి, చిన్నకోడిపల్లి గ్రామాల్లో 'గడప గడపకు మన ప్రభుత్వం'లో ఆయన ప్రజలతో మమేకమయ్యారు. సంక్షేమ పథకాల లబ్ధి వివరిస్తూ ప్రతి గడపకు కరపత్రాలు అందజేశారు. సంక్షేమ లబ్ధి ఇంటి ముంగిటకే అందుతోందని తామంతా ఆనందంగా ఉన్నామని ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే శంకరనారాయణ మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తుండడంతో ముఖ్యమంత్రి జగన్‌కు మంచి పేరు వస్తోందన్నారు. అయితే టీడీపీ నేతలు నిత్యం విష ప్రచారంతో బురదజల్లడం పనిగా పెట్టుకున్నారని విమర్శించారు. కళ్లముందు అభివృద్ధి జరుగుతున్నా వారికి కనిపించడం లేదా? అని ప్రశ్నించారు. సంక్షేమ లబ్ధి పొందిన వారిలో తెలుగుదేశం పార్టీ నేతలు కూడా ఉన్నారని తెలిపారు.

ప్రహరీ నిర్మాణానికి భూమి పూజ

కందకూర్లపల్లిలో దేవాలయం చుట్టూ ప్రహరీ నిర్మాణానికి ఎమ్మెల్యే శంకర నారాయణ భూమి పూజ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ రూప, ఎంపీపీ చంద్రశేఖర్, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ బి.నారాయణరెడ్డి, ఉప సర్పంచ్ శంకర్, సాంస్కృతిక విభాగం జిల్లా అధ్యక్షుడు మారుతిరెడ్డి, మండల కన్వీనర్ బోయ తిమ్మయ్య, ముఖ్య నాయకులు ఎన్ నారాయణరెడ్డి, రాజ్‌గోపాల్‌రెడ్డి, సచివాలయాల సమన్వయకర్త రవిశేఖర్‌రెడ్డి, స్థానిక నాయకులు నరసింహారెడ్డి, తిమ్మారెడ్డి, మారుతి, రాము, గోపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అమరాపురం: 'ప్రభుత్వం అందిస్తున్న నవరత్నాల పథకాలతో తాము సంతృప్తిగా ఉన్నాం.. పథకాలన్ని వలంటీర్లు ఇంటి వద్దకే వచ్చి అందిస్తున్నారు. ఇంతకన్నా మాకు ఏం కావాలి. మళ్లీ జగనన్నే ముఖ్యమంత్రిగా ఉండాలి' అని వీరాపురం ఎస్సీ, బీసీ కాలనీ వాసులు హనుమక్క, సరోజమ్మ, మంజుల, నాగమ్మ, శ్రీనివాస్, సుబ్బరాయప్ప, మంజునాథ తదితరులు తెలిపారు. బుధవారం మండలంలోని అమరాపురం గ్రామ సచివాలయం 2 పరిధిలోని వీరాపురంలో ఎమ్మెల్యే తిప్పేస్వామి ఆధ్వర్యంలో గడప గడపకూ మన ప్రభుత్వ కార్యక్రమాన్ని నిర్వహించారు. సంక్షేమ లబ్ధిని వివరిస్తూనే ఏమైనా సమస్యలున్నాయా? అని అడిగి తెలుసుకున్నారు. కొంతమంది ఇల్లు కావాలని, ఎస్సీ కాలనీలో కమ్యూనిటీ హాల్ మంజూరు చేయాలని కోరారు. డ్రైనేజీ నిర్మాణం, వీరాపురం రోడ్డు వర్షాలకు గుంతలు పడ్డాయని దాన్ని మరమతు చేయించాలని, ఇందిరమ్మ కాలనీలో ఇళ్ల పై వెళ్లిన విద్యుత్ తీగలను తొలగించాలంటూ పలువురు తమ సమస్యలను విన్నవించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తిప్పేస్వామి మాట్లాడుతూ సమస్యలను పరిష్కరించాలని సంబంధిత అధికారులకు సూచించారు. గత ప్రభుత్వ హయాంలో పేదలకు దక్కాల్సిన సంక్షేమ, అభివృద్ధి ఫలాలు పచ్చచొక్కాలకే పరిమితం అయ్యాయని విమర్శించారు. పేదలకు బియ్యం కార్డులు, సామాజిక పింఛన్ అందాలంటే జన్మభూమి కమిటీ సభ్యులకు కప్పం కట్టాల్సిన దుస్థితి ఉండేదన్నారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత చేపట్టిన ప్రతి పథకంలో అవినీతికి తావు లేకుండా నేరుగా లబ్ధిదారులకు అందిస్తున్నామన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కుంచిటి వక్కలిగ కార్పొరేషన్‌డైరెక్టర్లు లక్ష్మిదేవి, క్రిస్టియన్ ఫైనాన్స్ డైరెక్టర్ సుందర్‌రాజు, ఎంపీపీ ఈరన్న, జెడ్పీటీసీ సభ్యురాలు స్వారక్క, వైస్ ఎంపీపీ క్రిష్ణమూర్తి, నాయకులు త్రిలోక్‌నాథ్, శివకుమార్, నారాయణ, సురేష్‌కుమార్, శ్రీనివాస్, సుబ్బు, జేకే మూర్తి, డీలర్ శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఉల్లాసంగా.. ఉత్సాహంగా..



లాంగ్ జంప్ చేస్తున్న విద్యార్థిని



పరుగు పందెంలో పాల్గొన్న విద్యార్థులు

అమరాపురం: గ్రామీణ ప్రాంతాల్లో ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న బాలికల్లో దాగి ఉన్న క్రీడా నైపుణ్యాన్ని వెలికి తీయడమే ఆర్డీటీ సంస్థ ఉద్దేశమని ఆ సంస్థ స్పోర్ట్స్ డైరెక్టర్ వంశీకృష్ణ పేర్కొన్నారు. బుధవారం మడకశిర రీజియన్, గుడిబండ ఏరియా పరిధిలోని గుడిబండ, అమరాపురం మండలాల్లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న బాలికలకు అథ్లెటిక్స్ పోటీలను స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించారు.100 మీటర్ల పరుగు పందెంలో తేజస్విని, 200 మీటర్లలో సించన, 400 మీటర్లలో సౌమ్య, 400 మీటర్ల రిలేలో గుడిబండ జెడ్పీహెచ్ఎస్ విద్యార్థులు, షాట్‌పుట్‌లో బి.అక్షయ, లాంగ్‌జంప్‌లో రాజేశ్వరి ప్రతిభ చూపి జిల్లాస్థాయి పోటీలకు ఎంపికైనట్లు ఏటీఎల్ సావిత్రి తెలిపారు.

రీసర్వే పకడ్బందీగా జరగాలి

హిందూపురం: నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో ఇంటింటికీ వెళ్లి ఓటరు రీసర్వే పకడ్బందీగా జరిగేలా బీఎల్‌ఓలు సహకరించాలని తహశీల్దార్ హసీనా సుల్తానా, నోడల్ అధికారి సురేష్ అన్నారు. బుధవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో బీఎల్ఓ, రెవెన్యూ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈనెల 21 నుంచి ఆగస్టు 20 వరకు నియోజకవర్గ వ్యాప్తంగా ఓటరు రీసర్వే పకడ్బందీగా జరిగేలా చూడాలన్నారు. మున్సిపల్ కమిషనర్ ప్రమోద్‌కుమార్, అసిస్టెంట్ సిరికల్చర్ అధికారి సురేష్ , ఎంపీడీఓ నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

పరిగి: మండలంలోని ప్రతి రెవెన్యూ గ్రామంలో నమోదైన ఓటర్ల వివరాలను పక్కాగా తనిఖీ చేయాలని తహసీల్దారు సౌజన్యలక్ష్మి ఆదేశించారు. ఈఅంశంపై బుధవారం స్థానిక కార్యాలయంలో బీఎల్వోలు, వీఆర్వోలు, సచివాలయ ఉద్యోగులతో ఆమె ప్రత్యేక సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.

లేపాక్షి: స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో బుధవారం బీఎల్ఓ, రెవెన్యూ అధికారులతో తహసీల్దార్ బాబు సమావేశం నిర్వహించారు. తప్పులు లేని ఓటరు జాబితా తయారుకు అందరూ కృషి చేయాలన్నారు.

నిధుల మంజూరుకు కృషి



ఆల్‌హిలాల్ స్కూల్ విద్యార్థులతో మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త దీపిక

హిందూపురం: పట్టణంలోని ఆల్ హిలాల్ స్కూల్, జామియా మసీదు నిర్మాణం ఇతర సమస్యలన్నీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని హిందూపురం వైఎస్సార్ సీపీ సమన్వయకర్త టీఎన్ దీపిక అన్నారు. బుధవారం పట్టణంలోని ఆల్‌హిలాల్ స్కూల్‌ను సందర్శించి తర్వాత జామియా మసీదు కమిటీ సభ్యులతో మాట్లాడారు. ఆల్‌హిలాల్ స్కూల్‌లో మరుగుదొడ్లు, పాఠశాల గదుల నిర్మాణంతో పాటు భోజనశాల నిర్మాణానికి అవసరమైన నిధులు మంజూరు చేయించడానికి కృషి చేయాలని కోరారు. అలాగే విద్యార్థులతో ముచ్చటించి జగనన్న గోరుముద్ద , జగనన్న అమ్మ ఒడి గురించి అడిగి తెలుసుకున్నారు. తర్వాత జామియా మసీదు కమిటీ సభ్యుల సమావేశంలో పాల్గొని మసీదు సభ్యులతో చర్చించారు. అగిపోయిన మసీదు నిర్మాణ పనులు, శ్మశాన వాటిక స్థలంలో ప్రహరీకి నిధులు మంజూరు చేయించాలని కోరారు. మంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించడానికి కృషిచేస్తామని దీపిక హామీ ఇచ్చారు. కార్యక్రమంలో జామియా మసీదు కమిటీ అధ్యక్షులు నూరుల్లాఖాన్, ఉపాధ్యక్షులు ఖలీల్, హుమయ్యూన్, కార్యదర్శి ముక్తియార్, సహ కార్యదర్శి నస్రుల్లా, ముత్తవల్లి అస్లాం, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర సహాయ కార్యదర్శి కొటిపి హనుమంతరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జగనన్న సురక్షను సద్వినియోగం చేసుకోండి



వీరాపురంలో ఇంటింటి సర్వే నిర్వహిస్తున్న దృశ్యం

చిలమత్తూరు: 'జగనన్న సురక్ష' కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ పురుషోత్తమరెడ్డి సూచించారు. బుధవారం ఆయన వీరాపురం గ్రామంలో అధికారులు, వలంటీర్లుతో కలిసి ఇంటింటి సర్వే నిర్వహించారు. 22న వీరాపురం సచివాలయం వద్ద నిర్వహించబోయే జగనన్న సురక్ష కార్యక్రమానికి హాజరుకావాలని సూచించారు.

పెనుకొండ రూరల్: నగర పంచాయతీ పరిధిలోని వెంకటరెడ్డిపల్లిలో బుధవారం జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగానే 1475 మంది లబ్ధిదారులకు వివిధ సర్టిఫికెట్లు మంజూరు చేసినట్లు నగర పంచాయతీ కమిషనర్ వంశీకృష్ణ తెలిపారు. చైర్మన్ ఉమ్మర్ ఫరూక్, వైస్ చైర్మన్ సునీల్ తదితరులు పాల్గొన్నారు.

నేడు జగనన్న సురక్ష క్యాంపులు

మదకశిరరూరల్: మండలంలోని హరేసముద్రం-02, గౌడనహళ్లి గ్రామ సచివాలయాల వద్ద గురువారం జగనన్న సురక్ష క్యాంపులు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ సోనిబాయి, తహసీల్దార్ ముర్షావలి తెలిపారు.

వలంటీర్ పోస్టులకు దరఖాస్తు చేసుకోండి

అమరాపురం: మండలంలోని వివిధ గ్రామ సచివాలయాల పరిధిలోని ఖాళీగా ఉన్న వలంటీర్ పోస్టులకు అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఎంపీడీఓ మునిస్వామి తెలిపారు. అమరాపురం సచివాలయం 1 పరిధిలోని మహిళ (ఓసీ), హలుకూరు -2 లో 2 ఎస్సీ (పు), వి.అగ్రహారం ఎస్సీ 1 (మహిళ), బీసీ.బీ కేటగిరిలో 2 (మహిళ)లు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ఈ నెల 25లోపు ఏపీ వలంటీర్స్ లాగిన్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు. మరిన్ని వివరాలకు ఎంపీడీఓ కార్యాలయంలో సంప్రదించాలని ఆయన తెలిపారు.

యువతి అదృశ్యం



ఎస్.షాజియా (ఫైల్)

రొళ్ల: మండల పరిధిలోని రత్నగిరిలో నివాసం ఉన్న ఎస్.రహమతుల్లా పెద్ద కుమార్తె ఎస్.షాజియా అదృశ్యమైంది. ఇందులో భాగంగానే రహమతుల్లా ఫిర్యాదు చేసినట్లు ఎస్ఐ వెంకటరమణ తెలిపారు. ఈనెల 17న మధ్యాహ్నం ఇంటి బయటకు వెళ్లి తిరిగి రాలేదన్నారు. యువతి ఆచూకీ తెలిసిన వారు రొళ్ల ఎస్ఐ ఫోన్ నంబర్ 93460 10559 సమాచారం అందించాలన్నారు.

నేడు ప్రత్యేక సమావేశం

పెనుకొండ: పట్టణంలోని సబ్‌కలెక్టర్ కార్యాలయంలోని సమావేశపు భవనంలో గురువారం ప్రత్యేక సమావేశం నిర్వహిస్తున్నట్లు సబ్‌కలెక్టర్ కార్తీక్ తెలిపారు. త్వరలో జరిగే సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి అన్ని రాజకీయ పార్టీలతో సమావేశం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

అమరాపురం: మండలంలోని కెంకెర గ్రామానికి చెందిన వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకుడు జయప్రకాష్ తల్లి వారం క్రితం అనారోగ్యంతో మృతి చెందిన విషయం విధితమే. బుధవారం రోజున జరిగిన సంతాప సభ కార్యక్రమంలో ఎమ్మెల్యే తిప్పేస్వామి, మాజీ ఎమ్మెల్యే వైటీ.ప్రభాకరరెడ్డి హాజరై దివంగత నాగమ్మ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు.

పండ్ల మొక్కలు నాటించండి

రొళ్ల: ఉపాధి కింద పండ్ల మొక్కలు మంజూరైన రైతుల పొలాల్లో త్వరితగతిన మొక్కలను నాటించడానికి క్షేత్ర సహాయకులు చొరవ తీసుకోవాలని మడకశిర సీఎల్ఆర్సీ కోర్స్ డైరెక్టర్ లక్ష్మీనారాయణ సూచించారు. బుధవారం స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఏపీఓ ఓబుళప్పతో కలిసి ఉపాధి సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. మొక్కల సంరక్షణకు మూడేళ్ల పాటు బిల్లు మంజూరు చేస్తామని పేర్కొన్నారు. ఇందులో భాగంగానే రికార్డు నిర్వహణ పై అవగాహన కల్పించారు.

పేద కుటుంబానికి అండ



పింఛన్ మొత్తాన్ని అందిస్తున్న వలంటీర్ రసూల్‌ఖాన్

హిందూపురం: పట్టణంలోని ముక్కిడిపేటలో నివాసమున్న సయ్యద్ రషీద్ ఆటోడ్రైవర్. అతని కుమారుడు ఫరూక్ (12) బుద్ధిమాంద్యంతో పాటు వికలాంగత్వంతో బాధపడుతున్నాడు. గతంలో పింఛన్, ఇతర ఆర్థిక సాయాలేవీ అందలేదు. బాలుడి వేలు ముద్రలు పడకపోవడం పెద్ద సమస్యగా మారింది. బయోమెట్రిక్‌కు ఫోన్‌నెంబర్ లింక్ కాకపోవడంతో సంక్షేమ లబ్ధిని దూరమయ్యారు. ఈ నేపథ్యంలో వలంటీర్ రసూల్‌ఖాన్ ప్రత్యేక చొరవతో ఎమ్మెల్సీ మహమ్మద్ ఇక్బాల్‌కు సమస్యను వివరించారు. ఈ నేపథ్యంలోనే వలంటీర్, వార్డు వెల్ఫేర్ కార్యదర్శి అనంతపురంకు వెళ్లి సంబంధిత అధికారులతో మాట్లాడి ఫరూక్‌కు పింఛన్ మంజూరయ్యే కృషి చేశారు.



వలంటీర్ చొరవ మరవలేము



మా కుమారుడి వైద్యం కోసం చాలా ఖర్చు చేస్తున్నాం. మా ఇల్లు గడవడమే కష్టంగా ఉంది. గతంలో మాకు ఏ ప్రభుత్వం నుంచి ఎలాంటి సహాయం అందలేదు. సాంకేతిక కారణాల వల్ల పింఛన్ మంజూరు కాలేదు. పింఛన్ ఇప్పించడానికి వార్డు వలంటర్ రసూల్‌ఖాన్ చేసిన సహాయం మరువలేము. ఎమ్మెల్సీ ఇక్బాల్ సహాయంతో వలంటీర్‌తో పాటు సచివాలయ కార్యదర్శులు చంద్ర, ఆలంవలీ పింఛన్ వచ్చేలా చేశారు. వారికి మరోసారి కృతజ్ఞతలు తెలుపుతున్నాము.

– రషీద్, పర్వీన్, హిందూపురం

మైనార్టీల అభ్యున్నతికి జగనన్న కృషి

- జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మన్ నూరుల్లా



నింకంపల్లి మసీదులో అభివృద్ధి పనులపై చర్చిస్తున్న వక్ఫ్ బోర్డు సభ్యులు, మత పెద్దలు

హిందూపురం టౌన్: ముస్లిం మైనార్టీల అభ్యున్నతి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కృషి చేస్తున్నారని జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మన్ నూరుల్లా అన్నారు. బుధవారం హర్ దిల్ మే వైఎస్సార్, హమ్ సబ్ జగన్‌కే సాథ్ కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని జామీయా మసీదుతో పాటు పలు మసీదులను జిల్లా వక్ఫ్ బోర్డు కమిటీ బృందం పరిశీలించింది. ఈ సందర్భంగా మసీదుల్లో చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై అంచనా వేశారు. పట్టణంలోని నింకంపల్లి మసీదును కూడా వారు పరిశీలించారు. చైర్మన్ నూరుల్లా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అధికారం చేపట్టిన నాలుగేళ్లలో డీబీటీ ద్వారా వివిధ పథకాల కింద మైనార్టీలు 34,17,199 మంది లబ్ధిదారుల బ్యాంక్ ఖాతాలకు సుమారు 12 వేల కోట్లు జమ చేయడం జరిగిందన్నారు. సుమారు 32 వేల ఎకరాలు వక్ఫ్ ఆస్తులను స్వాధీనం చేసుకొని అన్యాక్రాంతం కాకుండా కాపాడారన్నారు. కార్యక్రమంలో జిల్లా వక్ఫ్ బోర్డు కార్యదర్శి ఇమ్రాన్ బాషా, కౌన్సిలర్ ముస్తాక్, వైఎస్సార్‌సీపీ నాయకులు బాషా ఖాన్ ఏహాసన్, ముజాహిద్, ముతవల్లీలు నురుల్లా ఖాన్, ముస్తాక్, అంజాద్, ఇమామ్‌లు, మౌజన్లు, తదితరులు పాల్గొన్నారు.

రొద్దం: రొద్దం జాబియ మసీదులో 'హర్ దిల్ మే వైఎస్సార్ హం సబ్ జగన్‌కే సాత్' కార్యక్రమం నిర్వహించారు. జిల్లా వక్ఫ్‌బోర్డు చైర్మన్ మొగల్ నూరుల్లా మాట్లాడుతూ మదరసాల అభివృద్ధికి, సామాజిక భద్రత, రాజకీయ ప్రాధాన్యత కల్పించడానికి ఈ కార్యక్రమం చేపట్టినట్లు వివరించారు. కార్యక్రమంలో నాయకులు బాషాఖాన్, ముజాహిద్, బాబాఫక్రొద్దీన్, మహబూబ్‌బాషా, ముతవల్లీ నూరుల్లా, షామీర్, నజీర్ తదితరులు పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ మహిళ మృతి



మృతురాలు ఆదిలక్ష్మమ్మ

పరిగి: మండలంలోని ధనాపురం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ఆదిలక్ష్మమ్మ (50) మృతి చెందినట్లు పరిగి పోలీస్‌స్టేషన్ హెడ్‌కానిస్టేబుల్ శ్రీనివాసులు తెలిపారు. మంగళవారం మధ్యాహ్నం ధనాపురం క్రాస్ వద్ద గుర్తు తెలియని కారు ఆదిలక్ష్మమ్మ ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనాన్ని ఢీ కొంది. గాయపడిన ఆమెను బెంగళూరు తరలించగా చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందిందన్నారు.

విద్యుత్ సమస్యలుంటే చెప్పండి

లేపాక్షి: మండలంలోని వివిధ గ్రామాల్లో విద్యుత్ సమస్యలు ఏమైనా ఉంటే లేపాక్షిలోని 33/11 కేవీ సబ్‌స్టేషన్ సెల్‌నంబర్ 8712625600 సంప్రదించాలని ఏఈ వెంకటేశులు ఒక ప్రకటనలో తెలిపారు. గతంలో ఉన్న ఫోన్‌నంబరు మార్చామన్నారు.

చిరు వ్యాపారులకు న్యాయం చేయండి

హిందూపురం అర్బన్: నూతన మున్సిపల్ కాంప్లెక్స్‌లో చిరు వ్యాపారులకు స్థలాలను కేటాయించాలంటూ బుధవారం పట్టణంలో సీపీఐ ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహించారు. సీపీఐ పట్టణ కార్యదర్శి వినోద్‌కుమార్, కార్యకర్తలను వన్‌టౌన్ పోలీసుస్టేషన్‌కు తరలించారు. అనంతరం వినోద్‌కుమార్, చిరు వ్యాపారులు మున్సిపల్ అధికారులను కలిసి వినతి అందజేశారు.